
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 11 | మార్చి | 2025 | పేజీలు:5



# శాశ్వత ఉద్యోగాలిస్తేనే... భూములిస్తాం...

**మా డిమాండ్స్ అంగీకరిస్తేనే ఓసీకి ఒప్పుకుంటాం**

**మెరుగైన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలి**

**గ్రామసభలో తేల్చి చెప్పిన తిర్లాపురం గ్రామస్తులు**




**మణుగూరు, మార్చి 11, ప్రజాజ్యోతి :** ఇప్పటికే సీతమ్మ సాగర్, రైల్వే ట్రాక్, ఓసీలకు వివిధ రకాలుగా భూములు కోల్పోయామని, తమ ప్రధాన డిమాండ్లను అంగీకరిస్తేనే భూములు ఇస్తామని తిర్లాపురం గ్రామస్తులు తేల్చి చెప్పారు. మంగళవారం మణుగూరు ఓసీ విస్తరణ నిర్మాణ ప్రాజెక్ట్ భూ సేకరణలో భాగంగా తిర్లాపురం రైతు వేదికలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ భూములు తీసుకుంటే సింగరేణి శాశ్వత ఉద్యోగం కల్పించాలన్నారు. తిర్లాపురం గ్రామం మొత్తం తీసుకోవాలని, మిగిలిన అరకొర భూమిలో నివాసం ఉండలేమని పేర్కొన్నారు. గతంలో ఓసీలకు భూములు ఇచ్చి తీవ్రంగా నష్టపోయామని, తమకు న్యాయం చేసేందుకు అధికారులే వెనుకడుగు వేస్తున్నారంటూ చట్టాలను, ఇతర రాష్ట్రాల్లో కోర్టులు ఇచ్చిన

- మిగతా 5లో



# వన్య ప్రాణుల సంరక్షణ ఏదీ..?

వివరాలు 3లో

**మాటు వేసి వేటు వేస్తున్నారు..**
**వేసవిలో వన్య ప్రాణుల విలవిల..**

అడవి సంప దలు కాపాడాల్సిన అధికార గణం దృష్టి సారించక పోవడమే వన్య ప్రాణులకు శాపంగా మారింది. దట్టమైన దండకారణ్యంలో వన్య ప్రాణులు వేటగాళ్ల మాటున పడి వేటుకు బలవుతున్నాయి. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా వ్యాప్తంగా అత్యధిక ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రదేశాలలో వేటగాళ్ల ఉచ్చుకు బలవుతు న్నాయి. కొత్తగూడెం జిల్లా అత్యధిక ఉష్ణోగ్రత నమో దుఅవుతున్న తరుణంలో దాహార్తి కోసం అడవిని దాటి గొంతు తడుపుకునేందుకు వస్తున్న మూగ జీవాలపై మానవ మృగాలు విరుచుక పడుతున్నారు.

- కొత్తగూడెం, ప్రజాజ్యోతి

# భూ క్రమబద్ధీకరణకు ఎల్ఆర్ఎస్ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**


మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ మార్చి 11, ప్రజాజ్యోతి :** ఈ నెల 31 నాటికి భూ క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఎల్. ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో టౌన్ ప్లానర్‌లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. 2020 తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్నవారు జిల్లాలో 5488 మంది ఎల్. ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, కానీ ఇప్పుడు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు కేవలం 400 మంది మాత్రమే ముందుకు వచ్చి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల ద్వారా నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఫోన్ నెంబర్లలో తేడాలు

మిగతా 4లో

# నిర్ణీత గడువులోగా 800 మెగావాట్ల పవర్‌ప్లాంట్ పూర్తిచేయాలి

- వచ్చే నెలలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి
- ప్లాంట్ నిర్మాణానికి బీహెచ్ఇఎల్‌తో ఒప్పందం
- సీఎండీ ఎన్.బలరామ్


అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ బలరాం

**ఇల్లందు, మార్చి 11, ప్రజాజ్యోతి :** మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చు కుందని సంస్థ సి అండ్ యండి ఎన్. బలరాం తెలిపారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో సి అండ్ యండి మాట్లాడుతూ గరిష్టంగా 4 సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలని సూచించారు. ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. అనంతరం బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ పార్థసారథి దాస్ మాట్లాడుతూ సింగరేణి పవర్ ప్లాంట్ ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

**ప్లాంట్ పూర్తయితే ఏటా రూ.300 కోట్ల లాభాలు**

ఈ ఒప్పందం ప్రకారం

మిగతా 5లో

## కారుణ్య నియామకాలకై ముఖాముఖీ



**ఇల్లందు, మార్చి 11, ప్రజాజ్యోతి :** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జిఎం వి. కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసురాలికి మంగళవారం జిఎం కార్యాలయంలో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఇంజనీర్ ఆర్వి. నరసింహ రాజు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా స్టోర్ నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసురాలికి వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత వారిని వైద్యపరీక్షల కొరకు పంపించిన అనంతరం నియామక ఉత్తర్వులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) జివి. మోహన్ రావు, ఏరియా స్టోర్స్ ఎస్ఇ (ఇ అండ్ యం) బి. నాగేశ్వరరావు, సీనియర్ పర్సనల్ అధికారి కె. సాయి స్వరూప్, జూనియర్ అసిస్టెంట్ అపర్ణ, సింధు ప్రియా తదితరులు పాల్గొన్నారు.

## ఐటిసి ఎంఎస్ కె - బంధన్ సేవలు అభినందనీయం

### ఐటీడీఏ పీవో బి.రాహుల్

**బూర్గంపహాడ్, మార్చి 11, ప్రజా జ్యోతి :** ఒంటరి మహిళలకు వ్యాపార పరంగా చేయూత నిచ్చి వారికి ఆర్థికంగా మెరుగు పడేలా చేయడం సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. మంగళవారం బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటిసి కళాభారతి లో ఐటీసీ బంగారు భవిష్యత్తు నిర్వహించిన అతి నిరుపేద సహాయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో కలిసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఐటిసి నిర్వహిస్తున్న ఎంఎస్ కె బంగారు భవిష్యత్తు అతి నిరుపేద సహాయ కార్యక్రమం నిరుపేద మహిళలకు మెలకువలను గుర్తించి వారికి అనేక రంగాలలో శిక్షణ ఇచ్చి ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి పలు రకాల కార్యక్రమాలను నిర్వహించి ఆర్థికంగా మెరుగుపరిచేందుకు తోడ్పడుతున్న ఐటిసి సంస్థకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వరదల కారణంగా అనేక గ్రామాలు ముంపునకు గురి అయితే అక్కడ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వేల మందికి భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి ముంపు గ్రామాల ప్రజలకు అనేక సేవలు అందించారని, ఐటిసి, సిఎస్ఆర్ నిధులతో అనేక గ్రామాల అభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. ఐటీసీ బంధన్ వారి సేవలు ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలిచాయని, భర్త లేని కుటుంబాల మహిళలకు వారి రెక్కల పై వారు నిలబడే భరోసా ఐటిసి సంస్థ వారు కల్పించారని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు, పేదలకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించడం, పేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా పరంగా సహకారం అందించడం అలాగే పై చదువులు చదవడానికి ఆర్థికంగా తోడ్పాటు అందించి వారి భవిష్యత్తులో స్థిరపడేలా ఐటిసి సంస్థ వారు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కళావేదికలో ఏర్పాటుచేసిన వివిధ స్టాళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐటీసీ వారి సహకారంతో వివిధ రకాల షాపులు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నామని జీవితాంతం ఐటీసీ సంస్థకి రుణపడి ఉంటామని మహిళలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిసి హెచ్ఆర్ జియం శ్యామ్ కిరణ్, ప్రజా ప్రతినిధులు, బూర్గంపహాడ్, భద్రాచలం, దుమ్ముగూడెం, అశ్వాపురం మండలాలకు చెందిన మహిళా లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు .




జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

# పెండింగ్ కేసులు సత్వరమే కృసి చేయాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్ , మార్చి 11, ప్రజాజ్యోతి :** పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్ పి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని కోర్టు డ్యూటీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్ పి రోహిత్ రాజు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పలు పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను



మాట్లాడుతున్న ఎస్పీ

స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేసులు పెండింగ్ ఉండడానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు కేసుల పురోగతి వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తూ కేసులలోని ప్రతి విషయాన్ని ఆన్లైన్లో నిక్షిప్తం చేయాలని సమావేశంలో పాల్గొన్న కోర్టు డ్యూటీ అధికారులకు తెలియజేసారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణా చర్యలు ఖచ్చితంగా తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్ బి డబ్ల్యు (నాన్ బెయిలబుల్ వారెంట్స్) జారీ విషయంలో అలసత్వం వహించచకుండా వ్యవహరించాలని సూచించారు. నేరస్థులకు శిక్ష పడే విధంగా కృషి చేసి కన్విక్షన్ రేటును పెంచాలని కోరారు. ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల సలహాలు సూచనలతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్సైలు హారిక, హసీనా, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐడి కార్డు జారీపై అపోహాలు వద్దు..

- దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలి
- మీసేవా కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వ పథకాల పట్ల దివ్యాంగులకు అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్



దివ్యాంగులకు పత్రాలు అందజేస్తున్న కలెక్టర్

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 11, ప్రజా జ్యోతి :** దివ్యాంగులకు యూనిక్ డిజబులిటీ ఐడి కార్డు జారీపై ఎలాంటి అపోహాలు వద్దని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా,శిశు, వయోవృద్ధుల , దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు, మీసేవ కేంద్ర నిర్వాహకులకు యూనిక్ డిసబిలిటీ ఐడి కార్డ్ ( యు డి ఐ డి) జారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు యూనిక్ డిజిటబులిటీ ఐడి కార్డు జారీపై అనేక అపోహాలు కలిగి ఉన్నారని, వాటిని నివృత్తి చేయడం కోసమే నేడు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగులకు ఇకపై సదరం సర్టిఫికెట్ల జారీ విధానం ఉండదని, వారికి యూడీఐడీ కార్డులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. వైద్యులు ధ్రువీకరించిన వైకల్య శాతం సర్టిఫికెట్ను, దివ్యాంగుల పూర్తి వివరాలను యూడీఐడీ పోర్టల్లో నమోదు చేయాలన్నారు. యూడీఐడీ కార్డులు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు చేరుతాయన్నారు. ఈ కార్డు కోసం మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. గతంలో సదరం ద్వారా 8 రకాల వైకల్యాలకు మాత్రమే ఉండేదని, కానీ ఇప్పుడు యూనిక్ డిజబులిటీ ఈ కార్డు ద్వారా 21 రకాల వైకల్యాలకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యూనిక్ డిజేబులిటీ ఐడి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి 5 సేవలు అందుబాటులో ఉన్నాయని, దానిలో 1)కొత్తగా యుఐడిఐ కార్డు దరఖాస్తు,2) పాత సదరం కార్డు ఉండి యుఐడిఐ కార్డ్ కొరకు దరఖాస్తు చేసుకోవడానికి,3) కార్డు పోయిన వారు తిరిగి దరఖాస్తు చేసుకోవడం,4) కార్డుల్లో తప్పులు సరి చేయడం, 5) వివిధ కారణాల వల్ల సర్టిఫికెట్ రాని వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారన్నారు. ఈ యు ఐ డి ఐ దరఖాస్తు చేసుకోవడానికి పేరు, ఫోన్ నెంబర్, మెయిల్ ఐడి, లింగము, ఫోటో, సంతకం, ఆధార్ కార్డు నెంబరు , అడ్రస్ ఉచితమైన సమాచారాన్ని నమోదు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఇంతకుముందు సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్నవారు డి ఆర్ డి ఏ కార్యాలయం నందు సంప్రదించడం ద్వారా వారికి యూ డి ఐ డి నెంబర్ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్డు కావలసినవారు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మీసేవ కేంద్రాల్లో వివిధ అవసరాలపై వచ్చిన దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, పథకాల అమలకు వారు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేయడం ద్వారా లబ్ది పొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు స్వయం ఉపాధి పథకం, వివాహ ప్రోత్సాహక బహుమతులు, దివ్యాంగులకు ప్రత్యేక పాఠశాలలు, విద్యార్థులకు స్కాలర్షిప్, బస్ , ట్రైన్ ప్రయాణాలలో రాయితీ , దివ్యాంగులకు అందించే ఉపకరణాలు పై దివ్యాంగులకు అవగాహన ఉండాలని ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. మీసేవ కేంద్రాలన్నిటిలోను ప్రభుత్వ పథకాలు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, బస్ పాస్ ఎలా దరఖాస్తు చేసుకోవాలి అన్నిటికీ సంబంధించిన బ్యానర్లు లేదా పోస్టర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగులకు ఉద్యోగంలో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లాలో సింగరేణి, నవభారత్, ఐ టి సి లాంటి సమస్యల్లో కూడా శిక్షణ కేంద్రాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని వాటిని ఉపయోగించుకోవాలని సూచించారు. నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రం ద్వారా దివ్యాంగులకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా చిన్న పరిశ్రమల ఏర్పాటు కు రాయితీ కల్పిస్తుందని వాటిని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. మీసేవ కేంద్రాలకు వచ్చే దివ్యాంగులకు మంచి సర్వీస్ అందించాలని కలెక్టర్ సూచించారు. వివిధ అవసరాలతో మీ సేవ కేంద్రాలకు వచ్చే దివ్యాంగులు వద్ద అధిక రుసుము వసూలు చేసిన, వారికి అందించే సేవల లో అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో మీసేవ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు ఇల్లందులో తమకు బిల్డింగ్ అనుమతి అడుగగా కలెక్టర్ అవసరమైనచోట ఉపయోగం లేకుండా బిల్డింగులు నిర్మించడం కంటే ఆ డబ్బును ఉపయోగించి ఒక పరిశ్రమను స్థాపించడం ద్వారా దివ్యాంగుల ఆర్థికంగా అభివృద్ధి కి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన చెప్పారు. ఆ విధంగా ప్రణాళికల రూపొందించి తమ వద్దకు రావాలని సూచించారు. వెంటనే దివ్యాంగులందరూ తమ చప్పట్లతో కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. అలానే దివ్యాంగులు మీటింగ్లు నిర్వహించుకోవడానికి తమ పరిధిలోని రైతు వేదికలను ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా, శిశు, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ రామ్మోహన్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సైదులు, దివ్యాంగ సంఘాల ప్రతినిధులు, దివ్యాంగులు, మీసేవ కేంద్రాలు నిర్వహకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# వన్య ప్రాణుల సంరక్షణ ఏదీ..?

## మాటు వేసి వేటు వేస్తున్నారు..
## వేసవిలో వన్య ప్రాణుల విలవిల..

**కొత్తగూడెం, మార్చి 11, ప్రజాజ్యోతి :** అడవి సంపదలు కాపాడాల్సిన అధికార గణం దృష్టి సారించక పోవడమే వన్య ప్రాణులకు శాపంగా మారింది. దట్టమైన దండకారణ్యంలో వన్య ప్రాణులు వేటగాళ్ల మాటున పడి వేటుకు బలవుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అత్యధిక ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రదేశాలలో వేటగాళ్ల ఉచ్చుకు బలవుతున్నాయి. కొత్తగూడెం జిల్లా అత్యధిక ఉష్ణోగ్రత నమోదుఅవుతున్న తరుణంలో దాహార్తి కోసం అడవిని దాటి గొంతు తడుపుకునేందుకు వస్తున్న మూగ జీవాలపై మానవ మృగాలు విరుచుక పడుతున్నారు. అటవీని సంరక్షించుకునేందుకు అధికారులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ వన్య ప్రాణుల సంరక్షణ కోసం శతవిధాల ప్రయత్నిస్తున్న ప్పటకి వేటగాళ్లు.. మాటుగాళ్లు గుట్టు చప్పుడు కాకుండా అమర్చిన విద్యుత్ తీగలకు అడ విలో మూగ జీవాలు ఆర్తనాథాలు మిన్నంటుతు న్నాయి. ప్రధానంగా వేటకు అలవాటు పడిన కేటుగాళ్లకు దండకారణ్యాన్ని ఎంపిక చేసుకుని అతి ఉత్సాహంగా రాత్రి వేళల్లో జంతు వేటకు బయలుదేరుతున్నారు. వేటగాళ్ల ఉచ్చుకు బలవుతున్న వన్య ప్రాణుల సంరక్షణ కోసం వేటగాళ్లు సవాళ్లు విసురుతున్న అటవీ శాఖ అధికారులు ఆ సవాళ్లను అధిగమించకుండా సతికలపడుతున్నారు. నియంత్రణ లోపంతో నీరు గారుస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో అటవీ భూభాగం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వేటగాళ్ల తాకిడికి వన్య ప్రాణులు బలవుతున్నాయి. ప్రధానంగా జిల్లాలోని భద్రాచలంలోని ఏజెన్సీ ప్రాంతాలు చర్ల, దుమ్ముగూడెం, కొత్తగూడెం ప్రాంతంలో బంగారు చెలక, మైలారం, పెనగడప, రుద్రంపూర్ , పెనుబల్లి ప్రాంతాలలో వన్య ప్రాణుల వేట అధికమని తెలుస్తుంది. ఒకవైపు ఎండలు మండుతున్నాయని దాహర్తి కోసం నీరు దొరకక , దప్పిక తీర్చుకునేందుకు అడవి నుంచి బయటకు అడుగు వేసిన మూగ జీవాలు వేటగాళ్ల మాటుకు గురి కావల్సిందే. అడవిలో నీటి నిల్వలు ఉన్న సరి హద్దు ప్రాంతాల్లో వేటగాళ్లు విద్యుత్ తీగలతో ఉచ్చులు అమర్చి యధేచ్చగా జీవాలను వేటాడుతు న్నారు. ఇటీవల కాలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి, మండలం, పెనగడప ప్రాంతంలో ఓ వేటగాడి ఇంట్లో విక్రయానికి సిద్ధంగా ఉన్న ఐదు కేజీల దుప్పి మాంసాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పెనగడప ప్రాంతాన్ని పరిశీలించి దుప్పి మాంసాన్ని పట్టుకున్నారు. నడి రోడ్డుపై ఓ ఇంట్లో దుప్పి మాం సం లభ్యం కావడంతో అటవీ శాఖ అధికారులకే దిమ్మ దిరిగే పరిస్థితి నెలకొంది. దీనిని బట్టి చూస్తే దండకరణ్యంలో యధేచ్ఛగా తిరుగుతున్న మూగ జీవాలు వాటి ఆహార నిమిత్తం లభ్యమయ్యేకర పల్లె ప్రదేశాలకు వెళ్తున్న క్రమంలో జంతువుల అడుగు లను కనుక్కున వేటగాళ్లు చాకచక్యంగా ఉచ్చు వలలు వేసి వన్య జీవుల ప్రాణాలను హరిస్తున్నారు. అంతేగాకుండా వన్య జీవుల మాంసాన్ని పట్టణ ప్రాంతంలో భోజన ప్రియులకు వేలాది రూపాయలకు విక్రయిస్తున్నారు. పట్టణ ప్రజలు కూడా జంతుబలి చట్ట రిత్యా నేరమని తెలిసినప్పటికీ గుట్టు చప్పుడు కాకుండా కొనుగోలు చేసి నోరార ఆరగిస్తున్నారు. ప్రధానంగా వేసవిలో ఎక్కువగా లభ్యమయ్యే జింక, దుప్పి, కుందేలు, కనుజుతో పాటు కౌజు పిట్ట,అడవి పావురాలు, కొండ గొర్రె తదితర వాటిపై వేటగాళ్లు ద%-%ష్టి సారిస్తున్నారు. అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టి వన్య ప్రాణులను సంరక్షించాలని ప్రభుత్వం వన్య ప్రాణ సంరక్షణ శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ వన్య ప్రాణుల మూగ జీవాలు రాను రాను వాటి సంతతి తగ్గ ముఖం పట్టింది. దీనిని బట్టి చూస్తే అటవీ శాఖ అధికారులు విధులు ఏమాత్రం అటవీ ప్రాంతంలో దృష్టి సారించక పోవడమేనని పలు విమర్శలు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో వేటగాళ్లకు అటవీ శాఖ అధికారుల ఆశీర్వాదాలు మెండుగా ఉన్నాయని, వారి అండతోటే వన్య ప్రాణుల వేట యధేచ్ఛగా కొనసాగుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దట్టమైన అడవి ప్రాంతంలో జల్లెడ పట్టి వేటగాళ్ల భం˘తం పట్టేందుకు పనిచేయాల్సిన అవసరం ఉందని ఉన్నతధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలుస్తుంది.

# ఐఎన్టీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ



బాధితులతో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్

**బూర్గంపహాడ్, మార్చి 11, ప్రజా జ్యోతి :** బూర్గంపహాడ్ మండలం సారపాకలో ఐటిసి పిఎస్పిడి ఐఎన్టియుసి నూతన క్యాలెండర్-2025 ను మంగళవారం యూనిట్ హెడ్ శైలందర్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం లాగే కార్మిక సోదరులందరూ భద్రత పాటిస్తూ ముందుకు సాగాలని, పరిశ్రమ అభివృద్ధి చెంది 8వ ప్లాంట్ త్వరగా ప్రారంభించే విధంగా యూనిట్ హెడ్ శైలందర్ కార్పొరేట్ స్థాయిలో చర్చించాలని కోరారు. అదేవిధంగా జరగబోయే 14వ వేతనం ఒప్పందం కూడా కార్మికులందరికి ఆమోద యోగ్యంగా ఉండేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ హెడ్ శ్యామ్ కిరణ్ ,ఐఎన్టియుసి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొనె రామారావు, యారం పిచ్చిరెడ్డి, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్, ఐఎన్టియుసి కార్మిక నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) సానుభూతిపరుడు మృతి

## నివాళులర్పించిన సిపిఐ(ఎం) బృందం



అంతిమయాత్రలో పాల్గొన్న సీపీఐ(ఎం) నాయకులు

**భద్రాచలం టౌన్, మర్చి 11, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని ప్రముఖ డప్పు కళాకారుడు సిపిఎం సానుభూతిపరుడు నారపొంగు కిషంధర్ అకాల మృతి చెందారు. ఈ మేరకు సిపిఎం పార్టీ ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ భౌతి కాయంపైన ఎర్రజెండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ నారా పొంగు కిసింధర్ ప్రముఖ డప్పు కళాకారుడని భద్రాచలంలో ఏ కార్యక్రమం జరిగిన తన డప్పు ద్వారా ప్రజలు ఆకట్టుకునే వాడని గుర్తు చేశారు. 2007లో జరిగిన పోలవరం పోరాటంలో పాల్గొన్నందుకు పోలీసులు పెట్టిన కేసులో సిపిఐ ఎం నాయకులతోపాటు 15 రోజులు పాటు వరంగల్ సెంటర్ జైల్లో జీవితం గడిపారని అన్నారు. సిపిఎం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని వారని తెలిపారు. ఎక్కడ ఏ కార్యక్రమం జరిగిన తన డప్పు కళతో పార్టీ కార్యక్రమాలలో ప్రజలను ఆకర్షించేవాడని అన్నారు. అటువంటి కిసింధర్ మరణించడం చాలా బాధాకరమని కిషన్ మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు వై వి రామారావు, రవి, గ్రామపంచాయతీ కార్మికులు కృష్ణ, రామకృష్ణ, పాల్గొన్నారు.

# ‘సీతారామ’ నీళ్లు భద్రాద్రి జిల్లాకి ఇవ్వాలి

## జిల్లాకి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం
## సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

**భద్రాచలం టౌన్,మార్చి 11, ప్రజాజ్యోతి :** సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులు, నింపిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు తీసుకు వెళ్లాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన అయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లాకు తీసుకుపోవడంనికి తాము వ్యతిరేకం కాదు అని అన్నారు. కానీ భద్రాద్రి జిల్లాకు అన్యాయం చేసి ఖమ్మం జిల్లాకు నీళ్ళు తీసుకెళ్తాము అంటే చూస్తూ ఊరికినేది లేదు అని హెచ్చరించారు. అశ్వాపురం మండలం తుమ్మలచెరువు, సుజాతనగర్ మండలం సింగభూపాలెం చెరువు, ములకలపల్లి మండలం పూసుగూడెం లిఫ్ట్ ద్వారా ఆ మండలంలో ఉన్న చెరువులు వాగులు, చంద్రుగొండ అన్నపరెడ్డి పల్లి, జూలూరుపాడు దమ్మపేట, అశ్వరావుపేట మండలాలలో అన్ని చెరువులు మరియు బూర్గంపాడు మండలం దోమల వాగు వంటి చెరువులు నింపిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకువెళ్లాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు . అశ్వాపురం మండలం కుమ్మరి గూడెం దగ్గర కడుతున్న సీతారామ ప్రాజెక్టు పూర్తికాకుండానే కాలువలకు నీళ్లు విడుదల చేసినట్టుగా అధికారులు మంత్రులు చెబుతున్నారని మరి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు? ప్రాజెక్టు పూర్తి కాకుండా ఇప్పుడు కాల్వల్లో నిల్వ ఉన్న నీళ్లను విడుదల చేసి ప్రాజెక్టు పూర్తి అయినట్టుగా కాలువలకు నీళ్లు ఇచ్చి రైతులని ఆదుకుంటున్నట్టుగా ప్రభుత్వం రైతులను, ప్రజలను మభ్యపెడుతున్నదని వాస్తవ విషయాలను ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న నీటి వనరులను సరిగా సద్వినియోగం చేయక పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. వాస్తవంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం సిపిఎం ఎన్నో పోరాటాలు చేసిందని, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో మహాప్రస్థానం పాదయాత్ర సాగిందని తద్వారా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నీళ్లు సమానంగా ఇవ్వాలనే సదు ఉద్దేశంతో ఆనాడు యాత్ర సాగిందని అన్నారు. ఆనాడు ఉన్నటువంటి డిజైన్లను అన్నిటిని మార్చి కొన్ని ప్రాంతాలకు అన్యాయం చేసి కొన్ని ప్రాంతాలకు మేలు చేయాలని ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం లోని మంత్రులు ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైనది కాదని అన్నారు. టేకులపల్లి మండలం, ఇల్లందు మండలం లోని రోల్లపాడు, బయ్యారం పెద్ద చెరువు ఇట్లాంటి వాటికి నీళ్లు తీసుకువెళ్లేటటువంటి ప్రతిపాదనలు ఆనాడు ఉన్నాయని, ఇప్పుడు వాటి ఊసే లేదని అన్నారు. ఇప్పటికైనా మంత్రులు ప్రభుత్వం ప్రాంతాల మధ్యన వైరుధ్యం పెట్టవద్దని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతులందరికీ మేలు చేసే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉండాలని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు వారి యొక్క అనుభవ నైపుణ్యాన్ని ఉపయోగించి ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకు వెళుతున్నారని, మరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అయితే ఖమ్మం జిల్లా వాళ్లను సంతృప్తి పరచాలని తుమ్మల ఆరాటం ప్రజలకు వివరించాలని కోరారు. చిత్తశుద్ధితోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులలో సీతారామ ప్రాజెక్టు నీళ్లను నింపి తర్వాతనే ఖమ్మం జిల్లా వాసులకు నీళ్లు ఇవ్వాలని ఆ రకమైనటువంటి చర్యలు తీసుకుంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదు అని అన్నారు. ప్రాంతాల మధ్యన వైరుధ్యం పెట్టే ఎత్తుగడలు మానియాలని ప్రజలకు వాస్తవ విషయాలు వివరించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులు కుంటలు నింపిన తర్వాతనే నీళ్లు తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇవ్వాలని లేని పక్షంలో రైతాంగాన్ని ప్రజలను సమీకరించి సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమానికి సిద్ధం అవుతుందని ఆయన హెచ్చరించారు. నీళ్లు మొత్తం వెళ్లి నా తర్వాత జిల్లాకు అన్యాయం జరిగిన తర్వాత బాధపడితే ఉపయోగం లేదని వాస్తవ పరిస్థితులను తెలుసుకొని ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి తమ జిల్లాలోని రైతాంగానికి మేలు చేసే విధంగా రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని అందుకు సిపిఎం పార్టీ సంపూర్ణమైన మద్దతును సంఘీభావాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా తెలియజేస్తుందని ఆ రకమైన పోరాటాలకు రైతాంగం సిద్ధం కావాలని కోరారు. భద్రాచలం పట్టణానికి ప్రభుత్వం తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బట్టి విక్రమార్క అనేక హామీలు ఇచ్చి ఒకటి కూడా అమలు జరపలేదని విమర్శించారు కరకట్ట విషయంలో తీవ్ర అన్యాయం చేశారని అన్నారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలని చూస్తే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని అన్నారు. భద్రాచలం పట్టణంలోని స్థానిక సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, డి లక్ష్మీ, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ లీలావతి, జీవనజ్యోతి, కే రమేష్, అజయ్ కుమార్, భూపేంద్రా, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

# వైభవంగా నవ కలశ అభిషేకం



పూజలు చేస్తున్న అర్చకులు

**భద్రాచలం టౌన్, మర్చి 11, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణం లోని కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నారసింహ స్వామి దివ్య సన్నిధి లో మంగళవారం నవ కలశ అభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉపాసకులు డాక్టర్ శ్రీమాన్ శ్రీకృష్ణ చైతన్య మాట్లాడుతూ మంగళవారం అత్యంత విశేషమైన ద్వాదశి అని, ద్వాదశి తిథులలో నరసింహ ద్వాదశి అనేది అత్యంత విశేషమైనటువంటిదని, నరసింహ ద్వాదశి రోజున నరసింహ స్వామివారి దర్శిస్తే సకల శుభాలు కలుగుతాయని, లోకకళ్యాణార్థం మంగళవారం సాయంత్రం 5:45 నిమిషాల నుండి నవ కలశ అభిషేకం తదనంతరం మహా ప్రదోష ఆరాధన నక్షత్ర హారతి కన్నులు విందుగా నిర్వహించామని తెలిపారు. అభిషేకం అనంతరం తీర్థ,ప్రసాదం అందించారు. అభిషేకానికి హాజరైన భక్తులు కల్పవృక్ష నరసింహ సాలగ్రామ ఆశ్రమంలో ముడుపులు సమర్పించిన 21 రోజుల్లో తమ కోరికలు తీరాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## భూ క్రమబద్ధీకరణకు ఎల్ఆర్ఎస్ చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

చిరునామాల్లో తేడాలు ఉండటం వల్ల అవి ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారికి చేరడం లేదన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో 2112 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని ఆయన తెలిపారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్. ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లారు యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ లు ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ రిజిస్టర్ వేణుమాధవ్, కొత్తగూడెం, పాల్వంచ టౌన్ ప్లానింగ్ ఇంజినీర్ లు, బిల్డర్లు లేఔట్ ప్లానర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బైతుల్లా మసీదు కమిటీ ఆర్థికసాయం అందజేత



**టేకులపల్లి, మార్చి 20, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన చేతుల రాములు ఈనెల 7 న రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం టేకులపల్లి బైతుల్లా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలు బేతంపూడి గ్రామానికి వెళ్లి చేతుల రాములు తల్లికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. రాములు మసీదు వద్ద ముస్లింలందరితో కలివిడిగా ,స్నేహపూర్వకంగా ఉండేవాడని అన్నారు. పండుగల సమయంలో , నమాజ్ వేళల్లో మసీదు వద్ద చిన్న చిన్న పనుల్లో సహాయంగా ఉండేవాడని వారు అన్నారు. మసీదు వద్ద రాములు చేసిన సేవలు మరువలేనివని మసీదు కమిటీ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైతుల్లా మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ వర్ధంతి

**కొత్తగూడెం మిన్సిపాలిటీ , మార్చి 11, ప్రజాజ్యోతి :** కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్ లో ఛత్రపతికి శివాజీ మహరాజ్ గారి 336 వ వర్ధంతి ని హిందు సామాజిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఛత్రపతి శివాజీ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడుతూ ఔరంగా జేబు పాలనలో హిందు దేవాలయాల ధ్వంసాని ఎదుర్కొని వాటి రక్షణ కోసం అలుపెరుగని పోరాటం చేసి భారత దేశంలో ఎన్నో ప్రఖ్యాతి గాంచిన, చరిత్ర గలిగిన శతాబ్దాల కాలం నాటి పురత దేవాలయాలను తన సైన్యంతో కలసి ఎంతో మంది ప్రాణాలను సైతం పణంగా పెట్టి దేవాలయలను, హిందువుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడారు. ఈ కార్యాక్రమని కి పలువురు బీజేపీ, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

# ఆహా ఏమి రుచి.. జిందా, తబ్బి హలీమ్

**భద్రాద్రిలో ఇరానీ వంటకాల ఘుమఘుమలు**

**రంజాన్ మాసంలో జోరుగా విక్రయాలు**





**భద్రాచలం , మార్చి 11, ప్రజాజ్యోతి :** రంజాన్ మాసం అంటే ఎవరికైనా ఠక్కున గుర్తుకొచ్చేది హలీం.. హరీస్.. ఒకప్పుడు హైదరాబాద్ వంటి మహానగరానికే పరిమితమైన ఈ ఇరానీ వంటకాలు నేడు అన్ని నగరాలు, పట్టణాలు, మండల కేంద్రా ల్లోనూ అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం రంజాన్ మాసం ప్రారంభం కావడంతో భద్రాచలం పట్టణంలో హలీం కేంద్రాలు వెలిశాయి. సాయంత్రం నాలుగు గంటలు నుంచే ఆ కేంద్రాల వద్ద వినియోగదారుల సందడి కనిపిస్తోంది. రంజాన్ మాసంలోనే లభించే హలీం, హరీస్ రుచి చూసేందుకు ప్రజలు ఇష్టపడుతున్నారు. భద్రాచలం పట్టణంలోని ఫారెస్ట్ ఆఫీస్ వద్ద జిందా, తబ్బిలు ఏర్పాటు చేసిన హలీమ్ సెంటర్ వద్ద రంజాన్ ఉపవాస దీక్షలు చేసే ముస్లింలతో పాటు, ఇతర వర్గాలకు చెందిన కూడా ఈ వంటకాన్ని అరగించేందుకు ఇష్టపడుతున్నారు. పొట్టేలు మాంసం, నెయ్యి, గోధుమ, పప్పులు, ఎండు ఫలా లు, రవ్వతో హలీం, హరీస్ ను తయారు చేస్తారు.దీంతో పోషకాహారంగా చెప్పవచ్చు. మట న్ హలీం ప్లేట్ రూ.180 నుంచి రూ.260, చికెన్ హరీస్ రూ.150 నుంచి రూ.200 వరకు విక్రయిస్తున్నారు.

**ఆరేళ్లుగా విక్రయాలు..**

6 ఏళ్లుగా హరీస్ కేంద్రం నడుపుతున్నారు. గతంలో నగరంలో ప్రధాన ప్రాంతాల్లోనే దుకాణాలు ఉండేవి, భద్రాచలం లో 6 ఏళ్లుగా విక్రయాలు చేస్తునాం . గిరాకీలు బాగానే ఉన్నాయి.

**–మహ్మద్ జిందా,హలీం సెంటర్, భద్రాచలం**

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

**ఇల్లందు, మార్చి 11, ప్రజా జ్యోతి :** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూని యన్ పిఎస్సి డబ్ల్యూటియు సిఐ ఆధ్వర్యంలో మంగళ˘వారం ఎమ్మెల్యే కోరం కనక˘య్యకు ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు, బ్రాంచ్ నాయకులు ధనాల శ్యామంత్, శేఖర్ లు వినతి పత్రం అందజేశారు. గత పది సంవత్సరాల కాలంలో సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు నయా పైసా వేతనం పెరగలేదని 12వ తారీకు నుండి జరగబోయే శాసనసభ సమావేశాలలో కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

## నాలుగు లీటర్ల నాటుసారా పట్టివేత

**టేకులపల్లి, మార్చి 10, ప్రజాజ్యోతి :** మండలంలోని బొమ్మనపల్లి, కొత్త తండ, మంగ్య తండ, శంభునిగూడెం,చంద్రుతండ,రాజు తండ,సూర్యతండ గ్రామాలలో మంగళవారం కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ఎస్ఐ గౌతమ్ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనకై దాడులు నిర్వహించిగా నాలుగు లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ఎస్ఐ గౌతమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రామకృష్ణ గౌడ్,హబీబ్, గురవయ్య, పార్థసారథి, వెంకటనారాయణ, రమేష్, సుమంత్ పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు డిమాండ్**



మాట్లాడుతున్న నాయకులు

**టేకులపల్లి, మార్చి 10, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్య అభిమన్యు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6500 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో గురుకులాల, ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాన్ని నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని డైట్ చార్జీలు పెంచే విధంగాచర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో ఇతర వసతి గృహాలలో సక్రమంగా మెనూ అమలు అయ్యేలా అధికారులు పర్యవేక్షణ పెరిగేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన అల్ప ఆహారం అందించాలని అన్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలో ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియ నియంత్రించాలని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని డిమాండ్ చేశారు. టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మించాలనీ అభివృద్ధి కోసం 10.కోట్లు కేటయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ కరుణాకర్ కుమార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను మోసం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు




నిరాహార దీక్షలో డప్పుప్రదర్శన చేస్తున్నదృశ్యం

**భద్రాచలం టౌన్, మర్చి 11, ప్రజాజ్యోతి :** ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొక్క వినేష్ మాదిగ అన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధతి చేసేకి ప్రభుత్వం చేపట్టాలని అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమాన్ని మాజీఎం యస్ ఎఫ్ అధ్యక్షులు నల్లగట్ల శివ మాదిగ పూలమాలలు వేసి ప్రారంభించారు. అనం తరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్య వాణి, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలో మాదిగ ఉప కులాల సామాజిక కుల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నారని, బుధవారం నుండి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేసి అసెంబ్లీలో తీర్మానం పూర్తిస్థాయిలో అమలుపరచాలని డిమాండ్ చేశారు . అదేవిధంగా మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తీర్మానం చేసి పూర్తిస్థాయి అమలుపరచనిచో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో నిర్వహించ తల పెడతామని హెచ్చరించారు. మొదట రోజు నిరసన దీక్ష శిబిరాన్ని ప్రముఖ అడ్వకేట్ అవులూరి సత్యనారాయణ మాదిగ నిమ్మరసం ఇచ్చి శిబిరాన్ని విరమించారు. కార్యక్రమంలో సుహా సిని, తిప్పనపల్లి సమత, బొక్క రాంబాబు, తోకల దుర్గాప్రసాద్, బొక్క పున్నయ్య పాల్గొన్నారు.

# బొగ్గు, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో పరస్పర సహకారం

## ఎన్ఎండీసీ, సింగరేణి నిర్ణయం



000

**ఇల్లందు, మార్చి 11, ప్రజాజ్యోతి :** బొగ్గు రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి దేశ అవసరాల దృష్ట్యా క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లోకి అడుగు పెట్టాలని కృత నిశ్చయంతో ఉందని, ఈ నేపథ్యంలో గత 60 ఏళ్లుగా ఖనిజాల ఉత్పత్తిలో అంతర్జాతీయ అనుభవం ఉన్న జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ) తో కలిసి నడిచేందుకు సంసిద్ధంగా ఉన్నామని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి ఎన్ఎండీసీ సీఎండీ అమితావ ముఖర్జీ, ఆ సంస్థ డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి సిఎండి ఎన్. బలరాం మాట్లాడుతూ విదేశాల్లో క్రిటికల్ మినరల్స్, ఇతర ఖనిజాల మైనింగ్ లో అపార అనుభవం ఉన్న ఎన్ఎండీసీ సహకారం తమకు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో మేథో విజ్ఞానాన్ని పంచుకునేందుకు ఐఐటీ– హైదరాబాద్ తో ఒప్పందం చేసుకున్నావ న్నారు. అనంతరం బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సాంకేతిక, మానవ వనరులపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలను వివరించారు. అనంతరం ఎన్ఎండీసీ సీఎండీ అమితావ ముఖర్జీ మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలు తీర్చడంలో సింగరేణి, ఖనిజ వనరులను జాతికి అందించేందుకు ఎన్ఎండీసీలు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి సహకరించేందుకు ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తాము చేపట్టబోయే ప్రాజెక్టుల్లో సింగరేణిని సహ భాగస్వామిగా చేసుకునే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. అలాగే జార?ండ్ లో తమకు దక్కిన బొగ్గు బ్లాక్ లోనూ అవసరమైతే సింగరేణి సహకారం తీసుకుంటామని తెలిపారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎండీసీ డైరెక్టర్లు విశ్వనాథ సురేశ్, (కమర్షియల్), వినయ్ కుమార్ (టెక్నికల్), జయ్ దీప్ దాస్ గుప్తా (ప్రొడక్షన్), ప్రియదర్శిణి గద్దం (పర్సనల్), సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్డీ ఎం సుభానీ, జీఎం (ఫైనాన్స్) సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం వేగాన్ని అదుపు చేయలేక చెట్టుకు ఢీ

**టేకులపల్లి, మార్చి 10,ప్రజాజ్యోతి :** మండలంలోని బోడు గ్రామానికి వెళ్లే రహదారిలోని పెద్దమ్మ తల్లి గుడి సమీపంలోని మూలమలుపు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం జరిగిన ఘటన స్థలంలో ఒకరు మృతి చెందారు.మరొకరు గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన జోగ వంశీ, పొడుగు ప్రవీణ్ అనే యువకులు బజాజ్ పల్సర్ ద్విచక్ర వాహనంపై వేగాన్ని అదుపు చేయలేక పెద్దమ్మ తల్లి మూలమూలుపులో చెట్టును ఢీ కొట్టారు. ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు అవ్వగా, మార్గంలో వెళ్లే ప్రయాణికులు గుర్తించి ఆటోలో మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ఉసిరికాయలపల్లికి చెందిన జోగ వంశీ చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విదితమే. గాయాల పాలైన పొడుగు ప్రవీణ్ పరిస్థితి విషమంగా ఉండగా కొత్తగూడెం నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం లోని మమత వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిసింది. ప్రవీణ్ హైదరాబాద్లో ఎలక్ట్రిషన్ గా పని చేస్తున్నట్లు తెలిసింది. టేకులపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# శాశ్వత ఉద్యోగాలిస్తేనే... భూములిస్తాం...

మొదటి పేజీ తరువాయి..

తీర్పులను గుర్తు చేస్తూ వివరించారు. తమ డిమాండ్లు అంగీకరించకపోతే ఇంచు భూమి కూడా ఇవ్వం ఇక్కడి నుంచి వెళ్లిపోండంటూ అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అనంతరం ఒక్కో రైతుకు మాట్లాడే అవకాశం ఇచ్చారు. తొలుత స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ మాట్లాడుతూ తీసుకోనున్న భూముల వివరాలు వెల్లడించారు. రైతులకు అన్యాయం చేయబోమని, స్థానికులకు స్కిల్ డెవలప్మెంట్ వంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఉపాధికి దారి చూపుతామని అన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ ఉపాధి కల్పిస్తామన్నారు. భూ సేకరణ చట్టం పరిధికి లోబడి జరుగుతుందని తెలిపారు.

**అభివృద్ధి అంటూ నిబంధనలు మార్చేస్తే ఎలా..?**

మేము సింగరేణికి భూములు ఇచ్చాం. ఉపాధి, సైడ్ డ్రైయిన్ల నిర్మాణం, తాగు నీటి సమస్య కోసం మమ్మల్ని గుర్తు పెట్టుకోరు. భూములు కోల్పోతే శాశ్వత ఉద్యోగాలు ఇవ్వడం కష్టమని అధికారులు చెబుతున్నారు. మరి బీటీపీఎస్ నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఎలా ఇచ్చారో చెప్పాలి. తిర్లాపురంలో భూములు కోల్పోతున్న సుమారు 350 మందికి శాశ్వత ఉపాధి, 2వ షెడ్యూల్లో ఉన్న ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఎందుకు ఇవ్వరో తేల్చాలని స్థానికుడు కోడి నాగరాజు అధికారులను నిలదీస్తూ, గ్రామసభలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీలపై సుప్రీంకోర్టు తీర్పులను ఉదహరిస్తూ వాగ్వాదానికి దిగారు.

**బలవంతపు భూ్ సేకరణ వద్దు**

ఏజెన్సీలో పనిచేస్తున్న అధికారులకు ఇక్కడి ప్రత్యేక చట్టాలపై అవగాహన లేకపోవడం బాధాకరం.



గ్రామ సభకు హాజరైన ప్రజలు

గ్రామసభకు సర్పంచ్ లేనప్పుడు ఊరి పెద్ద అధ్యక్షత వహించాల్సి ఉన్నా ప్రత్యేకాధికారి అధ్యక్షత వహించడమేమిటి..? 5వ షెడ్యూల్లో పేర్కొన్నట్లు ఆదివాసీలమైన మాకు 2013 చట్టం ప్రకారం మెరుగైన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలి. భూ సేకరణలో ఎల్టీఆర్ చట్టాన్ని, సుప్రీం కోర్టులో గతంలో ఇచ్చిన సమతా జడ్జిమెంట్ ను పరిగణనలోకి తీసుకోవాలని పీసా మణుగూరు మండల అధ్యక్షుడు సోడే రవి డిమాండ్ చేశారు.

**ఊరు మొత్తం తీసుకోండి...**

ఉన్న కొద్దిపాటి పొలం తీసుకున్నాక మాకు ఉపాధి ఎలా ? మొదట ఊరు తీసుకుని తర్వాత మా పొలాలు తీసుకోవాలి. ఒకవైపు రైల్వే ట్రాక్, మరోవైపు బ్లాస్టింగులు, మరో వైపు గోదావరి ఇప్పుడు సింగరేణికి ఉన్న భూములు కూడా ఇచ్చి మేము ఇక్కడే ఉండి గుండె నొప్పి, అనారోగ్యాల బారిన పడలేం. పునరావాసం కల్పించి మా పిల్లలకు శాశ్వత ఉపాధి కల్పించి, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాల్సిందే. మా భూములు తీసుకుని మాకు అన్యాయం చేయొద్దని మాజీ సర్పంచ్ పాయం కామరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మెరుగైన ప్యాకేజీతోపాటు శాశ్వత ఉద్యోగాలు ఇస్తేనే సహకరిస్తామని, లేదంటే ఎట్టి పరిస్థితులలో సహకరించబోమని సింగరేణి ఓపెన్ కాస్ట్ విస్తరణ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న తిర్లాపురం గ్రామ ప్రజలు గ్రామ సభను తిరస్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాఘవరెడ్డి, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్, డీటీ సునీతా ఎలిజబెత్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఎంపీడీఓ తెల్లూరి శ్రీనివాసరావు, మణుగూరు ఓసీ పీఓ శ్రీనివాసచారి, తిర్లాపురం పీసా ఉపాధ్యక్షుడు నర్సింహారావు, కార్యదర్శి స్వప్న, సింగరేణి అధికారులు లక్ష్మీపతి గౌడ్, రమేశ్, శ్రీనివాస్, ఎంపీవో పల్నాటి వెంకటేశ్వర్రావు, రెవెన్యూ అధికారులు, మాజీ సర్పంచ్ పాయం కామరాజు, ఆదివాసీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా 800 మెగావాట్ల పవర్ప్లాంట్ పూర్తిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

బిహెచ్ఇఎల్ సంస్థ 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి బాయిలర్స్, టర్బైన్స్, జనరేటర్ల (బి.టీ.జి.) ఏర్పాటుతో పాటు అన్ని రకాల సివిల్ తదితర అన్ని నిర్మాణాలను 48 నెలల్లో అనగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి సంస్థ 2016లో పూర్తయిన 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం విజయవంతంగా నడుస్తూ కంపెనీకి ప్రతి ఏడాది సుమారు రూ. 450 కోట్ల వరకు లాభాలను ఆర్జించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ప్లాంటు సుమారు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ను రాష్ట్ర అవసరాలకు అందించింది. ఈ నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పలుమార్లు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలలో కెల్లా అత్యధికంగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీఎల్ఎఫ్) సాధిస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇదే ప్రాంగణంలో సింగరేణి సంస్థ మరో యూనిట్ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీనితో ఈ కొత్త ప్లాంట్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థకు ఏడాదికి మరో రూ. 300 కోట్ల వరకు లాభాలు చేకూరే అవకాశం ఉంది. ఇది సింగరేణి ప్రగతికి ఎంతో దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్(పీ అండ్ పీ) కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్డిఎం. సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బిహెచ్ఇఎల్ జీఎం జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కమిషనర్కు వినతి



కమిషనర్కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఇల్లందు, మార్చి 11, ప్రజాజ్యోతి :** మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ బృందం మంగళవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ వేసవికాలం మొదలై మార్చి నెలలోనే అత్యధిక ఎండలు ఉండటంతో నిత్యం ఇల్లెందు ఆఫీసులకు వచ్చే ప్రజలు, ఇతర పనులపై బయటకు వచ్చే ప్రజలకు మున్సిపాలిటీ నుండి మున్సిపాలిటీ ఆఫీసు ప్రాంగణంలో, పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. చలివేంద్రాల వల్ల ప్రజలకు ఉపశమనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు శ్యామ్ తివారి, మైపా బాలరాజు, చిలుమల బాబు, దేశవత్ శ్రీహరి, కంది రవి, శ్యామ్ సుందర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మట్టెల రత్నాకర్, గుగులోతు రాందాస్, దేవరకొండ నవీన్, వాసం వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ లో చోరీ

**దుకాణంలో రూ.5 వేల నగదు, రూ. 50వేల సామాగ్రి అపహరణ**

**ఇల్లందు, మార్చి 11, ప్రజాజ్యోతి :** ఇల్లెందు మండలం రాజీవ్ నగర్ జెండాల వాగు వద్ద గల దుకాణంలో చోరీ జరిగిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. దొంగలు దుకాణం తలుపులు బద్దలు కొట్టి చోరీకి పాల్పడ్డారు. దుకాణ యజమానురాలు షరీఫా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు వివరాల మేరకు దుకాణంలోని రూ. ఐదు వేల నగదు, డీజిల్, పెట్రోల్ తో పాటు మద్యం బాటిళ్లు, ఇతరత్రా సామాగ్రిని అపహరించారని పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బాధితులతో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్